హెల్మెట్ తప్పక ధరించాలి

ప్రజాశక్తి - కడప : ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం వహించకుండా తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించి సురక్షితంగా తమ గమ్యస్థానాలను చేరుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు సూచించారు. గురువారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులోని కడప అసోసియేషన్ హాలులో హెల్మెట్ ధరించడం మొదలగు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. అతివేగం ప్రాణానికి ఉప్పు అని గ్రహించి గమ్యస్థానాలు చేరుకోవాలని తెలిపారు. హెల్మెట్ వాడకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమవుతుందని అన్నారు. హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, గుమస్తా క్లర్కులు పాల్గొన్నారు.

కష్టాల.. ఖరీఫ్!

- పదును కోసం ఎదురుచూపు
- కడపలో 22, అన్నమయ్యలో 18 శాతమే విత్తనం

ఖరీఫ్ సీజన్ తీవ్ర ఒడిదుడుకుల మధ్య సాగుతోంది. జూన్ ప్రారంభంలో అధిక వర్షపాతం నమోదు కావడం, జులైలో అత్యల్ప వర్షపాతం నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. జూన్‌లో ఆశించిన వర్షాలు నమోదు కావడం ఆశలు రేకెత్తించింది. నాలుగో వారం నుంచి జులై వరకు వర్షపాతం మందగించడంతో సాగు ఆశించిన రీతిలో సాగలేదు. ఆగస్టులోనైనా ఆశించిన వర్షపాతం కురుస్తుందనే ఆశాభావంతో రైతాంగం ఎదురుచూస్తోంది. ప్రతి రోజూ ఆకాశం కారు మబ్బులతో ఆశలు రేకెత్తించడం, చివరకు ఉస్సూరుమనిపించడం పరిపాటిగా మారింది. ఇటువంటి వ్యతిరిక్త పరిస్థితుల్లో కడప జిల్లాలో 22.77 శాతం, అన్నమయ్యలో 18.10 శాతం విస్తీర్ణంలోనే విత్తనం పడింది. జులై నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో విత్తనం పడాల్సిన తరుణంలో మేఘాలు ఊరించి ఉస్సూరుమనిపిస్తుండడం రైతుల్లో ఆందోళన నెలకొంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉభయ జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ నత్తనడకన సాగుతోంది. కడప జిల్లాలో 1,85,716 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 1,61,612 ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగు చేయాలనేది వ్యవసాయ శాఖల లక్ష్యం. కడప జిల్లాలో జూన్, జులై మాసాల్లో నుంచి 44,286 ఎకరాల్లోనే విత్తనం పడింది. కడపలో 22.77 శాతం, అన్నమయ్య జిల్లాలో 28,403 ఎకరాల్లోనే విత్తనం పడింది. కడప జిల్లాలో 22.77 శాతం, అన్నమయ్య జిల్లాల్లో 18.10 శాతం విస్తీర్ణంలోనే విత్తనం పడింది. ఉభయ జిల్లాల్లో

మిగిలిన పొలమంతా బీడుగా దర్శనమిస్తోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఉభయ జిల్లాల రైతాంగం సాగుకు సన్నద్ధమైంది. పొలంలో విత్తనం విత్తడానికి అన్ని విధాలుగా సిద్ధమైన తరుణంలో మేఘం ముఖం చాటేయడం నిరుత్సాహాన్ని కలిగించింది. కడప జిల్లాలో ప్రధాన పంట వరి పంట 76,992 ఎకరాలకు గానూ 8,049 ఎకరాలు, వేరుశనగ పంట 14,748 ఎకరాల్లో సాగుకుగానూ 5,789 ఎకరాలు, పత్తి 24,086 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా, 14,133 ఎకరాలో మాత్రమే విత్తనం పడింది. అన్నమయ్య జిల్లాలో 1,61,612 ఎకరాల్లో పంటల సాగు చేయడం వ్యవసాయ శాఖ లక్ష్యం. ఖరీఫ్ సీజన్ మొదలు నుంచి నేటి వరకు 28 వేల ఎకరాల్లోనే విత్తనం పడింది. ఈలెక్కన జిల్లాలో 18.10 శాతం విస్తీర్ణంలోనే విత్తనం పడింది. జిల్లా ప్రధాన పంట వేరుశనగ. జిల్లాలో 1,05,844 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 19,283 ఎకరాల్లోనే విత్తనం పడింది. 18.22 శాతం విస్తీర్ణంలో విత్తనం పండింది. మిగిలిన పొలమతా బీళు గానే దర్శనమిస్తోంది.

జులైలో వర్షాభావం వెంటాడింది. 96.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 37.8 మిల్లీమీటర్ల వర్షపాతం లోటు కొనసాగుతోంది. ఫలితంగా కడప జిల్లాలో ఖరీఫ్ మందగమనంలో సాగుతోంది. కడప జిల్లాలో 36 మండలాలు ఉన్నాయి. ఇందులో ఒక నెలలో కురవాల్సిన వర్షపాతాన్ని, రెండు, మూడు రోజుల్లో కురవడం తరువాత ముఖం చాటేయడంతో దుక్కులు చదును చేసుకోవడానికి సరిపోతోంది. విత్తనం వేయడానికి మరో పదునుపాటు కోసం నిరీక్షించాల్సి వస్తోంది. ఫలితంగా పంటల సాగు నత్తకనడకన సాగుతోంది. అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు ఉన్నాయి. ఇందులో తొమ్మిది మండలాలు సర్‌ప్లస్ వర్షపాతాన్ని కలిగి ఉన్నాయి. మరో 11 మండలాలు సాధారణ వర్షపాతాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం. మిగిలిన 10 మండలాల్లో లోటు వర్షపాతం కొనసాగుతోంది. రైల్వేకోడూరు, మదనపల్లి ప్రాంతాలు మినహాయిస్తే మిగిలిన మండలాలన్నీ మెట్టప్రాంతాలు కావడంతో వేరుశనగ సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడింది. వేరుశనగ ఆశాజనకంగా సాగు కావడం గమనార్హం. అన్నమయ్య జిల్లా భిన్నమైన బౌగోళిక వాతావరణ పరిస్థితులను కలిగి ఉన్న నేపథ్యంలో వేరుశనగ ఆశావహంగా సాగు కావడం గమనార్హం. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కురిసిన అరకొర వర్షానికి వేరుశనగ సాగుకు వాతావరణం అనుకూలించడంతో అంతంత మాత్రమే పంటల సాగు విస్తీర్ణం కనిపిస్తోందని చెప్పవచ్చు.

వీఆర్‌ఓను సస్పెండ్ చేయాలి : వ్య.కా.స

బద్వేల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం. బి. కోడూరు మండలం మేకవారిపల్లెలో భూపోరాటం చేస్తున్న వ్య.కా.స నాయకులు, ప్రజలు

ప్రజాశక్తి -గోపవరం

అడ్డగోలుగా భూములను ఆన్‌లైన్ చేసిన వీఆర్‌ఓ జగదీష్‌ను సస్పెండ్ చేయాలని, అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఓబుల వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం బద్వేల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ మండలం సి కొత్తపల్లి సర్వే నెంబర్ 54/3, 54/4, 54/5, 54/6, 54/7లలో ప్రభుత్వ భూమి ఉండగా, ఐదు నెలల క్రితం ఇళ్లలేని పేదలకు ఇవ్వాలని పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. 55 సర్వే నెంబర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల్లో అనేకమంది వీఆర్‌ఓ జగదీష్ అండదండలతో బినామీ పేర్లతో ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. తరువాత కొత్తగా 75/7 లెటర్ సృష్టించి సింగమల వెంకటసుబ్బమ్మ పేరుతో భూమిని కొంతమంది రాజకీయ నాయకులు రాజకీయాన్ని అడ్డం పెట్టుకొని జెసిబి డ్రోజర్‌తో చదును చేస్తుండగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆక్రమణను అడ్డుకున్నారని పేర్కొన్నారు. విషయం వీఆర్‌ఓ జగదీష్‌కు ఫోన్‌చేసి చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. ప్రభుత్వ భూములను వీఆర్‌ఓ ఆక్రమంగా అమ్ముకుంటున్నారని వాపోయారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని అనేక సందర్భాల్లో ధర్నా చేశామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎక్కిన బినామీ పేర్లను రద్దు చేయాలని కోరారు. లేకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ రూరల్ కార్యదర్శి రవిచంద్ర, బికోడూరు మండల కార్యదర్శి రామ్మోహన్, అట్లూరు మండల కార్యదర్శి రమణ, కార్యకర్తలు సునీత, సరస్వతి, మరియమ్మ స్వప్న, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి...

బి. కోడూరు మండల పరిధిలోని మేకవారిపల్లె రెవెన్యూ గ్రామం సర్వేనెంబర్ 575లో 170 ఎకరాలు ప్రభుత్వ భూములున్నాయని, వాటిని ఆన్‌లైన్‌మెంట్ చట్ట ప్రకారం మేకవారిపల్లె, మూరావారిపల్లెల్లో భూమిలేని పేదలకు భూ పంపిణీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం మేక వారి పల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 575లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూపోరాటం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అన్వేష్ వెంకటేష్ మాట్లాడుతూ పేదలకు గత 12 ఏళ్ల నుంచి భూ పంపిణీకి నోచుకోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, కాబట్టి అర్హులైన స్థానిక పేదలకు టిడిపి ప్రభుత్వం భూ పంపిణీ చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాలలో వలసలు నివారించడానికి ఏకైక ఉపాధి భూ పంపిణీ మాత్రమే అన్నారు. కాబట్టి భూముల అన్యాక్రాంతం కాకుండా పేదలకు ప్రభుత్వ భూములు మూడు ఎకరాలు చొప్పున భూ పంపిణీ నిర్వహించాలని ప్రభుత్వానికి కోరారు. జిల్లాలో ప్రత్యేకంగా ప్రభుత్వ భూముల అన్యాక్రాంతమైన వాటిని పైన సమగ్రమైన దర్యాప్తు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రామ్మోహన్, మేకవారిపల్లె భూపోరాట కమిటీ నాయకులు చిన్నయ్య, ఓబులేష్, చిన్న శేఖర్, రాజశేఖర్, చంద్ర బాల ఓబయ్య పాల్గొన్నారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

జిల్లాలో ఉపాధి అవకాశాలకు కొదవలేదు : కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్ :కొప్పర్తి పారిశ్రామికవాడలో నూతన పరిశ్రమల ఆవిర్భావంతో పాటు ఉత్పత్తులు కూడా ప్రారంభమయ్యాయని, జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదవ లేదని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం కొప్పర్తిలోని 540 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను కలెక్టర్ జెసి అదితి సింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఎంసిలో రెండు లక్షల చదరపు అడుగుల్లో ఎపిఐఐసి వారు నిర్మించిన షెడ్లలో 'అల్ డిక్సన్ కంపెనీ' సిపి ప్లస్ సంస్థ నిర్వహణలో సిసి కెమెరాలు, ఇతర ఎఐ, సైబర్ సెక్యూరిటీ సిస్టమ్స్ ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు. సిసి కెమెరాల నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను వారు యజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ ఇక్కడ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, సదుపాయలకు సంబంధించి ఎలాంటి అవస రాలున్నా తమకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో కడప ఆర్‌డిఓ వెంకట పతి, ఎపిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ ఉదయ్ కుమార్, ఇండస్ట్రియల్ జీఎం జయలక్ష్మి, అల్ డిక్సన్ జీఎం రాజీవ్ షైనీ పాల్గొన్నారు.

జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల సహకారం అవసరం

కడప : సమాజ ఆర్థికాభివృద్ధి తోపాటు జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం ఎంతైనా అవసరమని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని గ్రీవిన్స్ సెల్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి,) డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్‌ఆర్‌సి) బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల రుణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం జిల్లా మాట్లాడుతూ రుణాలు అందించడంలో జూన్ మాసంతానికి గాను వైఎస్ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందని చెప్పారు. సమావేశంలో డిఆర్‌డిఎ మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతీ ఆర్‌బిఐ ఎజిఎం ఆర్. కె.హనుమ కుమారి, నబెది ఎజిఎం విజయ విహారి, కెనరా బ్యాంకు ఎజిఎం మురళీమోహన్, పరిశ్రమలు, వ్యవసాయ అధికారులు, జిల్లా మేనేజర్లు, ఆర్‌ఎంలు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్- 19 గ్రూపు- బి అంతర్ జిల్లాల క్రికెట్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. గురువారం వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో చిత్తూరు, నెల్లూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 51.3 ఓవర్లలో 190 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని చరణ్జిత్ 45, ప్రణవ్ కృష్ణ 35 పరుగులు చేశారు. నెల్లూరు జట్టులోని పూర్ణ గణేష్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. హమీద్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన నెల్లూరు జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 36.0 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. పరుగులు చేశారు. **కెఎస్‌ఆర్‌ఎం క్రికెట్ మైదానంలో..** వెస్ట్ గోదావరి, కృష్ణా జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన వెస్ట్ గోదావరి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 87.0 ఓవర్లలో 281 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని రక్షణ్ 87, రేవంత్ 68 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన కృష్ణా జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 4.0 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 16 పరుగులు చేసింది. **కెఎల్‌ఎంఒ క్రికెట్ మైదానంలో** ..విశాఖపట్నం, శ్రీకాకుళం జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 66.2 ఓవర్లలో 212 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన విశాఖపట్నం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 23.0 ఓవర్లలో 82 పరుగులు చేసింది.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు, డివైఎఫ్ఐ నాయకులు

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్ : డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం పాటు పడుదామని ఎస్‌పి హర్షవర్ధన్ రాజు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కడప జిల్లా కమిటీ ముద్రించిన మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్లను ఎస్‌పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు, మాదకద్రవ్యాలు వంటి వాటి జోలికి వెళ్లవద్దని, వాటికి దూరంగా ఉండాలని చెప్పారు. యువత ఇటువంటి వాటి మోజులో పడి చెడు వ్యసనాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఇప్పటికే జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల వంటి వాటిని అరికట్టడానికి పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపిందని అన్నారు. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, మంచి భవిష్యత్‌తో నడిచి డ్రగ్స్ రహిత జిల్లాగా నిర్మిద్దామని యువత డ్రగ్స్ రహిత ఉద్యమంలో కలసి రావాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ మాట్లాడుతూ యువతను డ్రగ్స్, మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాల వైపు నుంచి మంచి సన్మార్గం వైపు నడవడం కోసం యువజన సంఘం అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి వంటి వాటికి యువత అలవాటు పడి నిండు జీవితాన్ని భావితరాల యువత నాశనం చేసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సుధాకర్, ఎస్బి సిఐ వెంకట కుమార్, నాయకులు రాజేంద్ర, సురేష్ పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి- కడప అర్బన్

పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పలు విభాగాలను ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు గురువారం పరిశీలించారు. కల్పతరు పోలీస్ వెల్ఫేర్ స్టోర్స్ సూపర్ మార్కెట్‌ను సందర్శించారు. అందులో లభించే కిరాణా, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువుల గురించి ఆరా తీశారు. నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సిబ్బందికి అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ ట్రాన్స్ పోర్ట్ విభాగం ను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ జిమ్‌ను సందర్శించి అందులోని పరికరాలను తనిఖీ చేశారు. కిడ్స్ స్కూల్‌ను సందర్శించి చిన్నారులతో కాసేపు గడిపారు. పిల్లలు ఆడుకునేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ సంక్షేమం లో భాగంగా నిర్వహిస్తున్న పుష్పగిరి గ్యాస్ ఏజెన్సీ ని పరిశీలించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ ను సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి ఎన్.సుధాకర్, ఆర్ఐ టైటస్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రతి సంవత్సరమూ ఆగస్టు1న పేపర్‌డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కడప టౌన్ బుక్స్ సెల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మైలవరపు జగదీష్, అధ్యక్షులు కుంజేటి శ్రీనివాసరావు, సెక్రటరీ కొమ్మూరి కిరణ్, ట్రెజరర్ సుమన్, రాష్ట్ర పేపర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వంకదరి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం కడప నగరంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాల 13వ వార్డు. బ్రాహ్మణ స్ట్రీట్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయేషా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు పేపర్‌డే సందర్భంగా వ్యాసరచ, చిత్రలేఖన, స్పెల్-బి పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాలు వచ్చిన వారికి బహుమతులు ప్రదాన చేశారు. పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థికి నోట్ బుక్స్, పెన్సు, పాడ్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గురువిరెడ్డి, వెంకటలక్ష్మి, విష్ణు ప్రియ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

కెసి కెనాల్‌కు నీరు విడుదల

కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

ప్రజాశక్తి-చెన్నూరు : శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువ కావడం, పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా విడుదల చేయడంతో వల్లూరు మండలం పెన్నానదిపై నిర్మించిన ఆదినిమ్మాయిపల్లి ఆనకట్ట వద్దకు చేరింది. గురువారం ఉదయం కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి కడప - చెన్నూరు కెసి కెనాల్ కాలువకు గేటు ఎత్తి నీటిని విడుదల చేశారు. ముందుగా కెసి కెనాల్ డిఇ బ్రహ్మారెడ్డి, ఎఇ జమల్‌వల్లి, ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డి, టిడిపి నాయకులు పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆనకట్ట పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కెసి కెనాల్ అధికారులతో కెనాల్ నీటి విషయంపై చర్చించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొట్టి పాటి రానా ప్రతాపరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇందిరెడ్డి శివారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, తెలుగు యువత కార్య నిర్వాహక జిల్లా కార్యదర్శి ఆవుల పవన్ కుమార్ రెడ్డి, ఆకుల చలపతి, ఆవుల బసి మణికంఠ.వల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **తూము గేటు మరమ్మతులు..** ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట నుంచి కడప మెయిన్ కేసి కెనాల్ శివాల్‌పల్లి గ్రామ సమీ పంలో బుడ్డాయపల్లి కెసి కెనాల్ ఉప కాలువకు సాగునీరు అందించే తూము గేటుతోపాటు ఇరువైపులా ఉన్న దిమ్మెలు దెబ్బతినడంతో చెన్నూరు గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి దృష్టికి తీసు కెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే కెసికెనాల్ డిఇఒ, ఎఇలతో మాట్లాడారు. వెంటనే స్పందించిన అధికారులు కేసి కాలువ గేటుకు మర మ్మతులు చేపట్టారు. దీంతో బుడ్డాయపల్లి, చెన్నూరకు చెందిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **అక్రమ కట్టడాలును కూల్చేస్తాం ..** కెసి కెనాల్ భూముల్లో ఎవరైనా అక్రమ కట్టడాలు నిర్మిస్తే వాటిని కూల్చి వేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కెసి కెనాల్ డిఇ బ్రహ్మారెడ్డి హెచ్చరించారు. గురువారం చెన్నూరు కేసి కెనాల్ పరిధిలో అక్రమంగా నిర్వహించిన కట్టడాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసి ప్రభుత్వ భూములను ఆక్రమించినా, అక్రమంగా కట్టడాలు చేపట్టినా చట్టరీత్యా నేరం అన్నారు. చెన్నూరు ఎస్‌బిఐ ఎదురుగా ఉన్న కెసికాలువపై అక్రమంగా నిర్మించిన భవనాలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన అంబవరం భాస్కర్‌రెడ్డితో మాట్లాడారు ఆయన వెంట ఎఇ జమాల్ వలి, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ వాలీబాల్ జట్టుకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-కలసపాడు : మండలంలోని నాయనపల్లికి చెందిన తలారి నరసింహరావు అనే విద్యార్థి అండర్-18 అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మున్నెల్లి ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామమైన నాయనపల్లెలో నిరుపేద కుటుంబాలో పుట్టి, ఒకపక్క చదువుకుంటూ, క్రీడలకు ప్రత్యేకప్రధాన్యత ఇస్తూ తనలోని సృజన్మాకతను వెలికి తీశారన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఇంటర్‌నేషనల్ స్థాయికి తలారి నరసింహరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ అధ్యక్షులు రంభ, ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ,అన్వర్ భాష వీరిని అభినందించారు.

సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం

ప్రజాశక్తి-కలసపాడు : ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు కలసపాడు మండల దళిత నాయకులు ఈరి, బాలాజీ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దాదాపు 30 ఏళ్ల నాటి పోరాటం, నిరీక్షణ నేటికీ సకకారమైందరి పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేకమందికి ఎస్‌సి వర్గీకరణతో ఉద్యోగాలు వచ్చి అనేక మంది జీవితాల్లో వెలుగు నింపారని తెలిపారు. **గోపవరం :** రిజర్వేషన్ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే, జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు కమలమ్మ ప్రకటనలో పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా ఎస్‌సి రిజర్వేషన్లపై మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేసిన అనేక ఉద్యమాలు చేసినందకు నేడు ఫలితం దక్కిందన్నారు. సుప్రీం తీర్పును స్వాగతిస్తామని తెలిపారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయంప్రతి కడప వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జిఎస్‌టి సర్టిఫికేట్ కోర్సు ముగింపు సందర్భంగా విద్యార్థులకు గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీతోపాటు అదనంగా నైపుణ్యాలు కలిగిన ఉండాలని, జిఎస్టి లాంటి చక్కటి కోర్సు నిర్వహించినందుకు వాణిజ్యశాస్త్రం విభాగం వారిని అభినందించినారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్

తల్లిపాలు బిడ్డకు అమృతాహారం, ప్రపంచంలో తల్లి పాలకు ప్రత్యామ్నాయం ఏదీ లేదని, శిశువు ఆరోగ్యంగా ఎదగడంలో తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం కడప జిజిహెచ్, రిమ్స్‌లోని నవజాత శిశు విభాగంలో తల్లిపాల వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లిపాల ఆవశ్యకత గురించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తొలి ఆహారం తల్లి పాలు, తొలి టీకా కూడా అమ్మపాలే, నూటికి నూరు శాతం పోషక విలువలున్న తల్లిపాలు శిశువు ఆరోగ్యంగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. భవిష్యత్తులో మంచి సామాజిక వనరుగా మన పిల్లలు తీర్చిదిద్దాలంటే ఆరోగ్యకరమైన, బలవర్ధక ఆహార విలువలున్న తల్లిపాలను ప్రతితల్లీ పుట్టిన పిల్లలకు ఇవ్వాలని కలెక్టర్ వివరించారు. ప్రతి ఒక్కరూ తమ బిడ్డలకు తల్లిపాలను కచ్చితంగా అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకటపతి, ఆర్‌డి ఎపివివిపి శ్రీనివాసులు, ఐసిడిఎస్ పీడీ శ్రీలక్ష్మి, డిఎహెచ్‌ఒ డాక్టర్ నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్‌రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ, నర్సింగ్ సూపరింటెండెంట్ మధురీ లత, పీడియాట్రిసియన్ డాక్టర్ వంశీ, వైద్య విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బోధనా అభ్యసన ప్రక్రియ సాగాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యార్థి కేంద్రీకృతంగా విద్యాభ్యాసన సాగినప్పుడే ప్రతి విద్యార్థి రాణించగలరని ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్‌రెడ్డి, కడప మండల విద్యాశాఖ అధికారి-1 గంగిరెడ్డి అన్నారు. గురువారం కడప నగరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్రాస్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పద్మావతమ్మ, దేవసేన ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులు జులై వరకు జరిగిన పాఠాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సిలబస్ పూర్తి కాని వారు విద్యార్థులకనుగుణంగా పూర్తిచేయాలని ఆదేశించారు. తరగతి గదిలో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే విధంగా బోధనాభ్యసన సాగించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ పడకూడదని, తాగునీరు వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలని పేర్కొన్నారు. పరిసరాలు, పాఠశాల టాయిలెట్లు శుభ్రంగా ఉండాలని పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు ఆహారంతోనే కేన్సర్

ప్రజాశక్తి- కడప అర్బన్ :ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల కేన్సర్‌కు దారి తీస్తుందని ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ రామాంజుల రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ ఊపిరితిత్తుల కేన్సర్ దినోత్సవం జెవివి, ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లోని ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువమంది లంగ్ కేన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి యువతకు సూచించారు. యువత కూల్‌డ్రింక్స్,స్మోకింగ్, డ్రింకింగ్ అలవాట్లు, బాగా డీప్ ఫ్రై చేసిన ఐటమ్స్ తినడం మానేయాలని చెప్పారు. మంచి ఆహారపు అలవాట్లు, జీవనశైలి ఈ వ్యాధి బారిన పడకుండా చేస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఆర్.వి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబంలో సోదరి లంగ్ కేన్సర్ వల్ల దూరమైందని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ జెవి వి ఆరోగ్య రంగంలో ఎన్నో జబ్బుల గురించి, వ్యాధుల గురించి అవగాహన సదస్సులు నిర్వహించామని చెప్పారు కార్యక్రమంలో ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల ఇంగ్లీష్ ఫ్యాకల్టీ శ్వేత, స్టాఫ్, విద్యార్థులు, జెవివి సభ్యులు సునీత, అరుణ, కామేశ్వరమ్మ, వెంకట రామరాజు, వెంకటేశ్వర్లు, రామాంజుల రెడ్డి, కిరణ్, మధు, పల్లవి పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రామాంజులరెడ్డి

సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం

– ప్రజాదర్బార్‌లో ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేద్దామని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఉదయం ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజక వర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ఎంపీకి వివరించారు. ఆయా గ్రామాల్లో గుంతల సమస్యలు, సిమెంట్ రోడ్లు విద్యుత్ సమస్యలు ఎంపీ దృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కార్యకర్తలు, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉంటామన్నారు. అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి వాటిని పరిష్కరించాలని ఎంపీ సూచించారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

– పులివెందుల ఎడిఎగా బాధ్యతలు చేపట్టిన అంబవరం ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని పులివెందుల వ్యవసాయ శాఖ ఎడిఎ అంబవరం ప్రభాకర్‌రెడ్డి సూచించారు. ఆయన గురువారం ఎడిఎగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం పులివెందుల డివిజన్‌లో ఉన్న అధికారులతో సమావేశమయ్యారు. వ్యవసాయంలో వస్తున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, చేయాల్సిన అంశాలపై చర్చించారు. రైతులు తమ పంటలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యానికి మంచి చేస్తాయన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి ఉన్న రంగాలను అధికారులు కలుపుకొని రైతులకు మేలు చేసేలా పని చేస్తామని తెలిపారు. సమావేశంలో డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి - చాపాడు

ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రొద్దుటూరు డిప్యూటీ డిఇఒ కృష్ణప్రసాద్ సూచించారు. గురువారం మండల పరిధిలోని అన్నవరం, గుండయ్యపల్లె పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. గుండయ్యపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తరగతి గదిలోని ప్రతి విద్యార్థి శక్తి సామర్థ్యాలను గుర్తించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల చిన్నచూపు చూడకుండా వారిని ప్రోత్సహించాలన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి రూ.50 వేలు వితరణ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వృద్ధాశ్రమానికి పులివెందుల టిడిపి ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బిటెక్ రవి) భార్య లత గురువారం రూ.50వేలు వితరణ చేశారు. నియోజకవర్గంలోని లింగాల మండలం ఇప్పట్ల గ్రామం వద్ద ఉన్న మాలి లీలావతి నాగిరెడ్డి వృద్ధాశ్రమ వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలు కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్వాహకులకు చెక్కు అందిస్తున్న మారెడ్డి లత

శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల గుర్తింపు రద్దు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల కేంద్రమైన సింహాద్రిపురంలో ఉన్న శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల గుర్తింపు రద్దు చేసినట్లు ఎంఇఒ ఓబులేసు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు డిప్యూటీ డిఇఒ కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు రద్దు చేసినట్లు తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల గుర్తింపు కడప పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రద్దు చేశారన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లల భవిష్యత్తు పట్ల శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.

ఎస్ఎంసి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

సింహాద్రిపురం : ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ పునర్వ్యవస్థీకరణ కోసం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ(ఎస్ఎంసి) ఎన్నికలకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ మేరకు ఆయా పాఠశాలల్లో గురువారం నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై 8వ తేదీతో ముగియనుంది. ఇందులో ఎస్ఎంసి సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకోనున్నారు.

చాపాడు : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు సంబంధించిన నోటీసులను సూచిక బోర్డులో ఏర్పాటు చేశారు. చాపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికలకు సంబంధించిన వివరాలను ప్రకటించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌస్ మొయిద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు ఫిర్యాదు

చక్రాయపేట : గండి క్షేత్రంలో జరిగే శ్రావణమాస ఉత్సవాలకు సంబంధించిన ప్రచార గోడపత్రాలు, ఆహ్వాన పత్రికల్లో ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యుల ప్రస్తావన లేకుండా కేవలం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నిర్వాహణలో అన్నట్లుగా రాయించుకోవడంపై కలెక్టర్ శివశంకర్ లోతేటికి గండి దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ ఫిర్యాదు చేశారు. గతంలో ఎప్పుడూ కూడా ఈ తప్పు జరగలేదని, ప్రొటోకాల్ ఉల్లంఘనపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం

వేంపల్లె : స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవాలని గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు.

'తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం'

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలే శ్రీరామరక్ష అని ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీలత పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి ముర్రుపాలే బిడ్డకు మొదటి టీకాగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు పాల్గొన్నారు.

ఖాజీపేట : ప్రతి బిడ్డకు పుట్టిన తర్వాత తల్లిపాలు పట్టించడం ఎంతో ఆరోగ్యదాయకమని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే గుణాలు అధికంగా ఉంటాయని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు జ్ఞానబి తెలిపారు. మైదుకూరు ప్రాజెక్ట్ పరిధిలోని దుంపలగట్టు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త గంగాదేవి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఆసుపత్రిలో తల్లులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు మాట్లాడుతూ తల్లి పాల వారోత్సవాలు ఈనెల 7వ తేదీ వరకు జరుగుతాయన్నారు. తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తారన్నారు. శంకరరావు వీధి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన ర్యాలీ, సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. వైద్యులు హిమబిందు, జాన్సీ, సౌమిని, సాహితి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాణెమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, డిపిఎంఒ శివశంకరయ్య, హెడ్ నర్సస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వేంపల్లె : పిల్లల సక్రమమైన పెరుగుదలకు తల్లిపాలు చాలా అవసరమని ప్రభుత్వ వైద్యాధికారులు పేర్కొన్నారు. స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఐసిడిఎస్, తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లి పాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ సునీత, సిహెచ్ఒ వెంకటరత్నం, బస్సయ్య, సూపర్‌వైజర్ వెంకట లక్ష్మమ్మ, ఎఎన్ఎం అంజనమ్మ, ఆశా సౌజన్య పాల్గొన్నారు.

సింహాద్రిపురం : తల్లిపాలు బిడ్డకు అమృతమని ఎంపిడిఒ సల్మాన్ రాజ్ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్, హెల్త్ సిబ్బంది ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ఆవరణంలో మనోహరం చేశారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి పద్మనాభరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చాపాడు : పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమతమని ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రమ్మ సూచించారు. స్థానిక కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు శుభరత్నమ్మ, రాజ్యలక్ష్మి, శారదమ్మ, ప్రత్యూష, వరలక్ష్మి, సౌజన్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముద్దనూరు : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, శిశువు జన్మించిన గంట తర్వాత తల్లి ముర్రు పాలు తాగించాలని ప్రాథమిక ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉప్పలూరు, కొలవలి గ్రామాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంపై స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : ఐసిడిఎస్ ప్రాజెక్టు ఇన్‌ఛార్జి సిడిపిఒ ఎన్.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి ముర్రుపాలు ఇవ్వాలన్నారు. బిడ్డకు మొదటి టీకా లాంటిది అన్నారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కరిష్మా, ఎంపిహెచ్ఒ రఘునాథ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జి. మాధవి, పి.రత్నకుమారి, కాశినాయన మండల సూపర్‌వైజర్ ఎన్. చంద్రకళ, కలసపాడు మండల సూపర్‌వైజర్ టి. హరిప్రియ, ఎఎన్ఎంలు, నిర్మల, సరస్వతి ,ఐశ్వర్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిడిఎస్ పోరుమామిళ్ల ప్రాజెక్ట్ సిడిపిఒ ఎన్.లక్ష్మీదేవి

ఆర్ఒ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టాలి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని కస్తూర్బాగాంధీ హైస్కూల్‌లో ఆర్ఒ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు గండి సునీల్‌కుమార్ కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, టిడిపి మండల నాయకులు బంకు శ్రీనుతో కలిసి గురువారం ఆర్ఒ ప్లాంట్, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండలశాఖ అధ్యక్షులు కలివేల రాజశేఖర్, నాయకులు అరవింద్, దేవ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా

పెద్దముడియం : పెద్దముడియం ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఒ లక్ష్మీనరసింహ అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులను ఎంపిడిఒ వివరణ కోరుతూ చర్చించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్‌గా అశోక్‌కుమార్

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ మెకానికల్ బ్రాంచ్ హెచ్ఒడిగా పనిచేస్తున్న జింకా అశోక్‌కుమార్ నూతన ప్రిన్సిపల్‌గా పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసి) చేపట్టారు. గతంలో ప్రిన్సిపల్‌గా ఉన్న జగదీశ్వరుడు ఉద్యోగవిరమణ పొందారు.

30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచింది

వేంపల్లె : ఎస్‌సి వర్గీకరణపై జరిగిన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచిందని ఎంఇఎఫ్ మండల కన్వీనర్ ముద్ది గంగయ్య పేర్కొన్నారు. గురువారం ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన న్యాయ బద్దమైన తీర్పును గౌరవిస్తూ వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గంగయ్య ఆధ్వర్యంలో పాలభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి పుల్లయ్య, మాజీ అధ్యక్షుడు వెంకటయ్య, రమణ, ఉత్తయ్య, గంగాధర్, ఆంజనేయులు, గురున్నాథం పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పోరాట ఫలితం గురువారం నెరవేరిందని ఎంఈఎఫ్ ఏపీ జెన్కో రాష్ట్ర అధ్యక్షులు కే సాల్మన్ తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళిత నాయకులు సింగరయ్య, ఓ.నరసింహులు, కె.బాలఓబయ్య, నరసింహులు, చంద్రకుమార్, ఓబులేసు, దస్తగిరి, సుబ్బయ్య, ఓబయ్య పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చూడాలి

జమ్మలమడుగు రూరల్ : ప్రధాన రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసు కోవాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి సూచించారు. స్థానిక డిఎస్పీ కార్యాలయం వద్ద రోడ్డును గురువారం ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్పీ బంగ్లా దగ్గర స్పీడ్ బ్రేకర్ ఎత్తుగా ఉన్నందున రాత్రి సమ యంలో రాకపోకలల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మెయిన్ రోడ్డులో సగభాగం ముందుకు రావడంతో వాహన దారులు రాత్రి పూట ఇబ్బందులకు గురవుతారన్నారు. బస్టాండ్ వద్ద ఇలాగే ఉందన్నారు. ఎన్‌బీహెచ్ ఇంజనీర్ సురేంద్రనాథ్‌రెడ్డికి వివరించారు. గోన పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు.

సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజలందరికీ సురక్షితమైన తాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక దళితవాడ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్‌ను గురువారం రఘునాథ్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ పాలనలో ఎన్టీఆర్ సుజల స్రవంతి ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. గండి రోడ్డులో పిల్లగుట్ట సమీపంలో రజకుల కోసం కాంగ్రెస్ పాలనలో ఏర్పాటు చేసిన దోబిఘాట్ స్థలంలో ఇంటి నిర్మాణాలకు అధికారులు అనుమతులు ఇస్తున్నారని, దోబిఘాట్ స్థలం కుదించకుండా చర్యలు తీసుకోవాలని రఘునాథ్‌రెడ్డి దృష్టికి మహిళా రజకులు తెచ్చారు. స్పందించిన ఆయన దోబిఘాట్ స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రజనీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఫయాజ్, పాపిరెడ్డి, భాస్కర్, వేమాకుమార్, డక్కా రమేష్, జబిబుల్లా, మస్తాన్, డాక్టర్ కరీముల్లా, పీరా సాహెబ్, నాగభూషణం, మహబూబ్ షరీఫ్, వెంకటస్వామి, బిజెపి నాయకురాలు సుష్మా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కృషి

– టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె ప్రధాన రహదారుల్లో వైసిపి పాలనలో అస్తవ్యస్తంగా తయారై, నిలిచి పోయిన రోడ్డు పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం స్థానిక శ్రీరాంనగర్ ప్రాంతంలో సామాజిక ఫించన్లు పంపిణీలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బిసి మండల కన్వీనర్ గోగుల మల్లికార్జునల ఆధ్వర్యంలో బిటెక్ రవి, ఎంపిడిఒ సంపతి దివిజా, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి ఫించన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్పీ జయరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, భాస్కర్, మారుతి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి హరీష్, బిజెపి నాయకులు గాలి హరి పాల్గొన్నారు.

ఘనంగా తులసిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - వేంపల్లె

పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి 73వ పుట్టిన రోజు వేడుకలను ఆయన స్వగృహంలో పులివెందుల ఇన్‌ఛార్జి ధృవకుమార్‌రెడ్డి, అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ తులసిరెడ్డి కట్ చేసి వారికి తినిపించారు. టిడిపికి చెందిన మాజీ దేవస్థానం చైర్మన్ జయచంద్రారెడ్డి, శివకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కూడా తులసిరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. కడపకు చెందిన కాంగ్రెస్ నాయకుడు సలావుద్దీన్, డైమండ్ హయూబ్, సర్దార్, గౌస్ శుభాకాంక్షలు తెలిపి పూలమాలలతో సత్కరించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న కాంగ్రెస్ శ్రేణులతోపాటు వేంపల్లె జర్నలిస్టులు తులసిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమా నాగరాజా, బాలం సుబ్బరాయుడు, రామకృష్ణ, వేమయ్య, చెన్నకేశవ, ఉత్తన్న, అమర్, శివ, సుబ్రమణ్యం శర్మ, జయరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యుడు వైద్యనాథ్, శివారెడ్డి పాల్గొన్నారు.

తులసిరెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్, టిడిపి నాయకులు

పెన్షన్‌లను పంపిణీ చేస్తున్న శ్రీరాములు యాదవ్

ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయం

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని, రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఇట్టెం శ్రీరాముల యాదవ్ పేర్కొన్నారు. మిడుతూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు అంకాల్ యాదవ్, జయుడు, నరసింహులు, యేసుపాదం పాల్గొన్నారు.

మైదుకూరులో 97 శాతం పించన్లు పంపిణీ

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు పట్టణంలో గురువారం సాయంత్రానికి 97 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జబ్బర్‌మియా తెలిపారు. గురువారం తెల్లవారుజాము నుంచి సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. పూర్తిగా మంచానికే పరిమితమైన డిఎన్‌హెచ్ఓ లబ్ధిదారునికి రూ.15 వేలు పెన్షన్ డబ్బులను కమిషనర్ జబ్బర్‌మియా అందజేశారు. 97 శాతం పెన్షన్లను పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని అభినందించారు. పట్టణంలో గురువారం తెల్లవారుజామున నుంచి సచివాలయ సిబ్బంది ఎన్టీఆర్ పెన్షన్ భరోసాను పెన్షన్ దారులకు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్‌లో క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆకుల కృష్ణయ్య ఆధ్వర్యంలో యూనిట్ ఇన్‌ఛార్జి తుపాకుల రమణ, శాంతినగర్ బూత్ ఇన్‌ఛార్జి శాంతినగర్ ప్రసాద్, సుధాకర్ ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు.

శాంతినగర్‌లో పెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు

చాపాడు : మండల పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నామని టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి తెలిపారు. అన్నవరానికి చెందిన విభిన్నప్రతిభావంతురాలు మాడిశెట్టి అనూషకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ రూ.6,000 హాస్పిటల్ వద్ద అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద్యాల లోకేశ్వరరెడ్డి, శెట్టిపల్లె అమీర్, పంచాయతి కార్యదర్శి శ్రీను వాసులు, ఎఎన్ఎం పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : పింఛన్లు అందజేస్తున్న టిడిపి నాయకులు

ఒంటిమిట్ట : టిడిపి మండల కమిటీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, కాంట్రాక్టర్ ఎస్.వి. రమణ, పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. **చెన్నూరు :** మండలంలోని చెన్నూరు లక్ష్మీనగర్‌లో కమలాపురం ఎమ్మెల్యే పుత్తాచైతన్యరెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ అందజేశారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌ఛార్జులు జడ లక్ష్మీనారాయణ, విశ్వం, ఐటిడిపి ఎంకె కాంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, మండల టిడిపి ఇన్‌ఛార్జులు కల్లూరు విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. **కడప సిటీ :** కడప 20 డివిజన్ ఇంచార్జి లోమడ చంద్రమోహన్‌రెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, మారుతి నగర్‌లలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
I.A. No. 245 of 2024
in Original Suit No. 548 of 2018.

Between:
K. Obulesu, Son of Obanna, aged about 48 years, Hindu, Dhobhi, resident of D.No. 42/444, N.G.O. Colony, Kadapa City. **...Petitioner/Plaintiff**

And

4. P.Deena Pradeepika, Wife of Manoraj, Christian, residing in D.No. 39/461-12 Up, Om Shanti Nagar, Kadapa.
11. K.Grace Vanaja, Wife of Late K.L. Chowdary, Christian, residing in D.No. 8/372, Chandra Mouli Nagar, Kadapa City.
...Respondents/Defendants

ప్రతివాదులు రెస్పాండెంస్లు 4 అండ్ 11 కి నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదులు 4 అండ్ 11 హాజరు నిమిత్తము తేదీ.12/8/2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప.
సెల్: 9440673990

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
I.A. No. 289 of 2023
in Original Suit No. 505 of 2018.

Between:
S. Chakra Pani, Son of Sanjeevaiah, aged about 53 years, residing in D.No. 42/444, N.G.O. Colony, Kadapa City. **...Petitioner/Plaintiff**

And

3. V. Karuna Kumari @ Jamuna, Wife Jakaraiah, Christian, residing in D.No. 4/ 308-A, Chinna Chowk, Kadapa.
4. P. Deena Pradeepika, Wife of Manoraj, Christian, residing in D.No. 39/461-12 Up, Om Shanti Nagar, Kadapa.
5. R. Deenamma, Wife of Steefen Paul, Christian, residing in D.No. 39/484 - C5, Vivekananda Nagar, Kadapa.
6.S. Venkata Subbamma, Son of Devanna, Christian, residing in 39/461-11 Up, Om Shanti Nagar, Kadapa City.
7. S. Vimalamma, Wife of Jayaraju, Christian, residing in D.No. 39/484-C1 Up, Vivekananda Nagar, Kadapa City.
8. S. Sujatha Rani, Wife of S. Joel Richadson, Christian, residing in D.No. 39/484 -C4, Vivekananda Nagar, Kadapa City.
9. V. Vedamani, Wife of Late Jakaraiah, Christian, residing in D.No. 4/308-1-5-Up, Pakkeerpalli, Chinna Chowk, Kadapa City.
10 S. Kantamma, Wife of S. Poulaiah, Christian, residing in D.No. 39/484 - C3, Vivekananda Nagar, Kadapa City.
11. K. Grace Vanaja, Wife of Late K.L. Chowdary, Christian, residing in D.No. 8/372, Chandra Mouli Nagar, Kadapa City.
...Respondents/Defendants

ప్రతివాదులు రెస్పాండెంస్లు 3 నుండి 11 కు నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదులు 3 నుండి 11 కు హాజరు నిమిత్తము తేదీ. 12/8/2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప.
సెల్: 9440673990

Under the instructions of my client, V.Ramesh Reddy, S/o V.Malla Reddy, Resident of D.No. 2/277-5, Balaji Nagar, Kadapa, YSR District.
1. My client states that he is natural guardian to his Minor Daughter by name VENNAPUSA PRANAVA HASINI, born on 14.09.2009
2. My client's daughter studied 10th Standard (Class X) at Hyderabad Public School, Kadapa and passed the same in March, 2024 bearing Roll No.1244174/059 with Candidate ID: 8284305. The COUNCIL FOR INDIAN SCHOOL CERTIFICATE EXAMINATIONS, NEW DELHI ICSE (CLASS X) YEAR, 2024 EXAMINATION was issued Pass Certificate.
3. But in the said certificate my client's daughter's name, and Father Name and mothers Name Sur-Name were not mentioned Intial and without incorperating surnames. Thus, now my client's daughter certificate should be corrected as mentioned below.
Mistaken Names : V.PRANAVA HASINI
Correct Names : VENNAPUSA PRANAVA HASINI
Mother's Name Mistaken Names: V.Uma Maheswari
Mother's Name Correct Names: BODA UMA MAHESWARI
Father's Name Mistaken Names: V.RAMESH REDDY
Father's Name Correct Names: VENNAPUSA RAMESH REDDY.
This is kind notice of general public and school authorities.

G.VENKATESWARA REDDY,
Advocate, KADAPA.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
I.A. No. 291 of 2023
in Original Suit No. 520 of 2018.

Between:
K. Durga Rajendra Reddy, Son of K.Chandra Sekhar Reddy, aged about 44 years, Hindu, Private Job, residing in D.No.41/1725-19-1, Sankarapuram, Kadapa City.
...Petitioner / Plaintiff

And

4. P.Deena Pradeepika, Wife of Manoraj, Christian, residing in D.No.39/461-12 Up, Om Shanti Nagar, Kadapa.
11. K.Grace Vanaja, Wife of Late K.L.Chowdary, Christian, residing in D.No.8/372, Chandra Mouli Nagar, Kadapa City.
...Respondents/ Defendants

ప్రతివాదులు రెస్పాండెంట్స్ 4 అండ్ 11కి నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదులు 4 అండ్ 11 హాజరు నిమిత్తము తేది.12/8/2024 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా గాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప.
సెల్: 9440673990

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
I.A. No. 287 of 2023 in
Original Suit No. 549 of 2018

Between:
K. Sayamma, Wife of K. Chandra Sekhar Reddy, aged about 72 years, Hindu, Housewife, resident of D.No. 41/1725-19-1, Sankarapuram, Kadapa City. **...Petitioner/Plaintiff**

And

4. P. Deena Pradeepika, Wife of Manoraj, Christian, residing in D.No. 39/461-12 Up, Om Shanti Nagar, Kadapa.
9. V. Vedamani, Wife of Late Jakaraiah, Christian, residing in D.No.4/308-1-5-Up, Pakkeerpalli, Chinna Chowk, Kadapa City.
11. K.Grace Vanaja, Wife of Late K.L. Chowdary, Christian, residing in D.No. 8/372, Chandra Mouli Nagar, Kadapa City.
...Respondents/Defendants

ప్రతివాదులు రెస్పాండెంస్లు 4,9 అండ్ 11 కి నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదులు 4,9 అండ్ 11 హాజరు నిమిత్తము తేదీ.12/8/2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప.
సెల్: 9440673990

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
I.A. No. 290 of 2023
in Original Suit No. 519 of 2018.

Between:
P. Kiran Kumar Reddy, Son of Lakshmi Narayana Reddy, aged about 45 years, Hindu, Private Job, residing in D.No. 6/895-16, Sankarapuram, Kadapa City. **...Petitioner/Plaintiff**

And

4.P.Deena Pradeepika, Wife of Manoraj, Christian, residing in D.No. 39/461-12 Up, Om Shanti Nagar, Kadapa.
9. V. Vedamani, Wife of Late Jakaraiah, Christian, residing in D.No. 4/308-1-5-Up, Pakkeerpalli, Chinna Chowk, Kadapa City.
11.K.Grace Vanaja, Wife of Late K.L. Chowdary, Christian, residing in D.No. 8/372, Chandra Mouli Nagar, Kadapa City.
...Respondents/Defendants

ప్రతివాదిలు రెస్పాండెంస్లు 4,9 అండ్ 11 కి నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదులు 4, 9 అండ్ 11 హాజరు నిమిత్తము తేదీ.12/8/2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప.
సెల్: 9440673990

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 62/2023

బాదుబోయిన తులశమ్మ, W/o సుబ్బారావ్, హిందూ, 52 సం॥లు, ఫ్లాట్ నెం.205, B-Block, Elite Avenue అపార్ట్‌మెంట్, ప్రొద్దుటూరు. **...వాది**

Vs

దరువుబాయి మహబూబ్‌బాషా @ దారుబాయి మహబూబ్ బాషా చనిపోయినందున వారసులు
1. దారుబాయి ఇర్ఫాని, W/o మహబూబ్ బాషా, ముస్లిం 45 సం॥లు.
2. డి.సోహైల్, S/o మహబూబ్‌బాషా, 12 సం॥, మైనరు గార్డియన్ తల్లి డి.ఇర్ఫాని
3. డి.సనా, D/o మహబూబ్‌బాషా, 12 సం॥, మైనరు గార్డియన్ తల్లి డి.ఇర్ఫాని
సాకిన్ అందరూ డోర్ నెం.17/408, నడింపల్లి వీది, ప్రొద్దుటూరు.
...ప్రతివాదులు

సమను/నోటీసు

పై నెంబరు దావాను దావా మొత్తం వగైరాలు రా కోరి D1 to D3 ప్రతివాదులు అయిన మీ పైన దాఖలు చేస్తు I.A.No.941/2023వ పిటిషన్‌ను D2, D3 ప్రతివాదులు మైనర్లు అయిననందున గార్డియన్‌గా 1వ ప్రతివాది అయిన డి.ఇర్ఫాని గారిని నియమించకోరుచూ దాఖలు చేసివున్నారు. అట్టి దావా యందు I.A.No.941/2023వ పిటిషన్ యందు ఎవైనా ఆక్షేపణలు వున్న యెడలపై కోర్టు యందు 28.8.2024వ తేదీన ఉ॥10.30 గం॥లకు స్వయంగా కానీ లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగ తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది:28.8.2024
//By Order of the Court//
ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.